**AIDS** info net www.aidsinfonet.org

SAATHII

# ప్నిమోసైటిస్ నిమోనియా

## PCP

Fact Sheet No. - 515

**పిసిపి అనగా ఏమి?**

హెచ్.ఐ.వి రోగులలో సాధారణంగా వచ్చే అవకాశ వ్యాధి పిసిపి హెచ్.ఐ.వి రోగులలో వైద్యం తీసుకొనక పోతే దాదాపు 85% రోగులకు కొంత కాలానికి పిసిపి వస్తుంది. ఈ వ్యాధి వలన చాలా మంది హెచ్.ఐ.వి రోగులు మృత్యువాత పడుతున్నారు.

ఈ మధ్యకాలంలో పిసిపికి పూర్తిగా వైద్యం చేసి అరికట్ట కలిగినప్పటికీ 10% రోగులు చనిపోతున్నారు.

ఈ మధ్యకాలంలో శక్తివంతమైన యాంటీ రిట్రావైరల్ వైద్యంతో పిసిపిని పూర్తిగా అరికట్ట కలుగుతున్నారు. (403 సమాచార పత్రం చూడండి) దురదృష్టవశాత్తు వైద్యం చేయించుకోకుండా చాలాకాలం నుండి హెచ్.ఐ.వి తో బాధపడుతున్న రోగులలో పిసిపి ఇంకా వస్తుంది. నిజానికి హెచ్.ఐ.వి రోగులలో సిడి4 సంఖ్య 50 కన్నా తక్కువగా అయినప్పుడు వైద్యం మొదలు పెట్టుటకు వేచివున్న హెచ్.ఐ.వి రోగులలో 30% నుండి 40% రోగులకు పిసిపి వస్తుంది. రోగులు పిసిపి బారిన పడకుండా జాగ్రత్తపడుటకు సులువైన మార్గం హెచ్.ఐ.వి వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి అవసరమైన వైద్యం తీసుకొనవలెను.

పిసిపి సూక్ష్మక్రిముల వలన సంక్రమిస్తుంది. పరిశోధకులు దీనిని నిమోసైటిస్ జీరోవేసి అని పిలుస్తారు. శక్తివంతమైన వ్యాధినిరోధక శక్తి ఈ సూక్ష్మక్రిములను అదుపులో పెడుతుంది. కాని బలహీనమైన రోగ నిరోధక శక్తి వున్న పిల్లలలోను పెద్దలలోను ఈ సూక్ష్మక్రిములు పిసిపి ని కలుగ చేస్తాయి.

ఈ నిమోసైటిస్ క్రిములు ఊపిరితిత్తులలో చేరి నిమోనియా వ్యాధిని కలుగ చేస్తాయి. సిడి4 సంఖ్య 200 కన్నా తక్కువ ఉన్న హెచ్.ఐ.వి రోగులలో పిసిపి వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. (124 సమాచారపత్రం చూడవలెను) ముందు నుండి వేరే అవకాశ వ్యాధులతో బాధపడ్తూ సిడి4 సంఖ్య 300 కన్నా తక్కువ ఉన్నప్పుడు కూడా ఈ వ్యాధి సంక్రమించే ప్రమాదం ఉన్నది. పిసిపి వచ్చిన రోగులు బలహీనంగా అవుతారు. బరువుతగ్గుతారు మరియు పిసిపి తగ్గినప్పటికీ బలహీనత వల్ల మరల తిరగబడే అవకాశముంటుంది.

ఊపిరి పీల్చుట కష్టంగా ఉండటం, జ్వరం మరియు పొడి దగ్గు వంటి లక్షణాలు పిసిపి వచ్చినప్పుడు మొదటగా కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడను సంప్రదించాలి. సిడి4 సంఖ్య 300 కన్నా తక్కువగా ఉన్న ప్రతి రోగి పిసిపి వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకొనుటకు వైద్యుడను సంప్రదించాలి.

**పిసిపి వైద్యము :** చాలా కాలం నుండి పిసిపిని వైద్యం చేయుటకు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న కాన్సర్ రోగులలో ఆంటీబైటిక్స్ మందులు ఉపయోగిస్తున్నారు. అవే మందులు ఎయిడ్స్ రోగులకు కూడా పనిచేస్తాయి. అవి ఈ మధ్య జరిగిన పరిశోధనలో తెలుసుకున్నారు.

టి.ఎమ్.పి/ఎస్.ఎమ్.ఎక్స్, డప్సోన, పెన్టమిడిన్ మరియు ఎటోవక్వ్యాన్ మందులు వాడతారు.

1. TMP/SMX (బ్యాక్టీరియం లేక సెప్ట్రి 535 సమచార పత్రం చూడండి) పిసిపి కి చాలా ప్రభావ వంతమైన మందు. ఇది ట్రిమెతోప్రిమ్ మరియు

సల్ఫమెథోక్సజోల్ మందుల (TMP/SMX) కలయికతో ఏర్పడిన యాంటీబయాటిక్.

2. డప్సోన (533 సమాచార పత్రం చూడవలెను) మందు కూడా TMP/SMX వలె చాలా వరకు ప్రభావ వంతంగానే పనిచేస్తుంది.

3. పెన్టమైడిన్ (Nebupent, Pentam, Pentacarinat) (537 సమాచార పత్రం చూడవలెను) అనే మందు గాలితో పీల్చే ద్రవ రూపంలో ముక్కులోనికి పీల్చుతారు. ఇది పిసిపి వైద్యంలో ఉపయోగిస్తారు. పిసిపి తీవ్రంగా ఉండే రోగులకు సూది మందు రూపంలో నరాలలోనికి ఇస్తారు.

4. ఆటోవక్యాన్ (538 సమాచార పత్రం చూడవలెను) పిసిపి వ్యాధి తక్కువగా ఉంటే TMP/SMX లేక పెన్‌టామైడిన్ మందులు వాడలేనివారికి ఈ మందు ఇస్తారు.

**పిసిపి ని అరికట్టవచ్చునా?**

శక్తి వంతమైన ఏ.ఆర్.టి మందులు వాడి పిసిపి ని అరికట్టవచ్చును. సిడి4 సంఖ్య 200 కన్నా తక్కువగా ఉన్న రోగులలో కూడా పిసిపి కి మమూలుగా వాడే మందులతోనే వైద్యం చేయవచ్చు.

పొగత్రాగుటం మానుటవలన కూడా పిసిపి వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చును. పొగత్రాగని హెచ్.ఐ.వి రోగుల కన్నా పొగత్రాగే హెచ్.ఐ.వి రోగులకు పిసిపి వచ్చే అవకాశం 3 రెట్లు అధికం.

మందుల కలయికతో ఉన్న ఏ.ఆర్.టి వైద్యం వలన సిడి4 సంఖ్య పెరుగుతుంది. సిడి4 సంఖ్య 200 కన్నా ఎక్కువ పెరిగి అలానే 3 నెలల పాటు ఉన్నట్లయితే పిసిపి మందులు వాడటం ఆపవచ్చును. అయినప్పటికి పిసిపి మందులు ఖరీదు తక్కువ మరియు వాటి వలన కలిగే ఇతర ప్రభావాలు కూడా తక్కువే కనుక సిడి4 సంఖ్య 300 కన్నా ఎక్కువ అయ్యే వరకు మందులు ఆపవలసిన అవసరం లేదని కొంతమంది వైద్యుల అభిప్రాయం రోగులు వారికి వైద్యుడు వ్రాసి ఇచ్చిన మందులు ఆపాలని అనుకుంటే వైద్యునితో సంప్రదించవలెను.

**ఏ మందులు చాలా మంచివి:** బాక్ట్రిమ్ లేదా సెప్ట్రా TMP/SMX మందులు చాలా ప్రభావ వంతంగా పనిచేస్తాయి. ఇవి ఖరీదు కూడా తక్కువ. ఇది మాత్రల రూపంలో ప్రతిరోజు ఒక మాత్ర చొప్పున తీసుకుంటారు. వారానికి 3 మాత్రల చొప్పున తగ్గించవచ్చును. అందువలన మందుల వలన కలిగే ఇతర ప్రభావాలు లేక ఎలర్జీలు తగ్గుతాయి.

SMX అనే మందు వలన చాలా మందిలో ఎలర్జీలు, చర్మం ఎర్రబడుట లేక జ్వరం వంటి ఇతర ప్రభావాలు కన్పిస్తాయి. అటువంటప్పుడు రోగులు కొంచంకొంచం మందు తీసుకోవటం మొదలు పెట్టి శరీరం దానికి అలవాటుపడిన తరువాత మొత్తం పరిమాణంలో మందు తీసుకోవచ్చును. ఈ నిమోనియా రోగులు ప్రతినెల ఒకసారి వెళ్ళి నెబ్లైజర్ పెట్టుకొనవలెను. ఈ నెబ్లైసర్‌లో పొగరూపంలో మందు ఊపిరితిత్తులలోనికి పీల్చుతారు. దీనిని 30 నుండి 40 నిమిషాల పాటు పీల్చాలి. పెంటామైడిన్ అనే ముక్కు ద్వారా పీల్చే మందును వాడే రోగులకు ఈ వ్యాధి మరల, మరల వచ్చే అవకాశం ఉన్నది. అందువలన యాంటీబైయాటిక్స్ మందులు వాడుట మంచిది.

**ముగింపు సమాచారం :** ఇప్పుడు పిసిపిని వైద్యంతో పూర్తిగా తగ్గించ వచ్చును. అరికట్టవచ్చును. హెచ్.ఐ.వి ఉన్నదని తెలియని రోగులకు పిసిపి ఇంకావస్తుంది. శక్తివంతమైన ఏ.ఆర్.టి మందులు వాడుట వలన సిడి4 సంఖ్య తగ్గకుండా చూసుకోవచ్చు. ఒకవేళ సిడి4 సంఖ్య 300 కన్నా తక్కువగా ఉంటే వైద్యునితో మాట్లాడి పిసిపి రాకుండా జాగ్రత్తపడాలి. సిడి4 సంఖ్య 200 కన్నా తక్కువగా ఉన్నప్పుడు యాంటీ పిసిపి మందులు తప్పని సరిగా తీసుకోవాలి.